


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

ఆదివారం 25 మే 2025


# అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

- బ్లాక్ బర్లీని చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తాం
- రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు, లోకేష్ ప్రత్యేక శ్రద్ధ
- సమస్య ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్తున్నాం
- గ్రేడ్ వన్ రూ.12 వేలు, గ్రేడ్ 2 క్వింటా ధర రూ.5 వేలు
- పిఎంఎల్ ఏపి పొగాకు పరిశ్రమను పరిశీలన
- ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో రైతులతో ముఖాముఖి
- పొగాకు మండెలను పరిశీలించిన మంత్రులు మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి



సూర్యప్రతినిధి, ఒంగోలు

పొగాకు రైతులు పండించిన బ్లాక్ బర్లీని చివరి ఆకు కొనే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజారపు అచ్చంనాయుడు భరోసా ఇచ్చారు. బ్లాక్ బర్లీ పొగాకు రైతులు, బయ్యర్లుగా ఉన్న కంపెనీ ప్రతినిధులతో ముఖాముఖి మార్టూరు మండలంలోని పర్చూరు శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగింది. సుదీర్ఘ చర్చ అనంతరం బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను మంత్రి ప్రకటించారు. బ్లాక్ బర్లీ పొగాకును రెండు గ్రేడ్లతో కొనుగోలు చేస్తామని మంత్రి తెలిపారు. కామన్ వెరైటీ క్వింటా ధర రూ.12 వేలకు, లో గ్రేడ్ రకాన్ని రూ.6,000ల లతో కొనుగోలు చేయాలని ధరలను నిర్ణయించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరలలో హెచ్చు, తగ్గులు ఉన్నప్పటికీ నిర్ణయించిన ధరను అమలు చేయాలని కంపెనీలకు సూచించారు. పొగాకు కొనుగోలులో ప్రాసెసింగ్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. అవసరమైతే మార్క్ ఫెడ్ ద్వారా బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు ప్రారంభిస్తామని ప్రకటించారు. చివరి ఆకు వరకు రైతులు పండించిన పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వాని దేనన్నారు. ఇందుకోసమే ఆరు సబ్ కమిటీలను

మిగతా 3లో



## యోగా సాధనపై అవగాహన కల్పించాలి

**21న అంతర్జాతీయ యోగా దినోత్సవం**

**జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కార్యక్రమాలు**

**కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా వెల్లడి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలో 10 లక్షల మందికి యోగా సాధనపై అవగాహన కల్పించేలా జిల్లా వ్యాప్తంగా యోగ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం ప్రకాశం భవనం ఎదురుగా ఏర్పాటు చేసిన యోగాలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఆర్డీఓ లక్ష్మిప్రసన్న, నగర కమిషనర్ వెంకటేశ్వరరావు,

మిగతా 3లో



## జడ బాలనాగేందర్‌పై టిడిపి క్యాడర్ ఫైర్

- కూటమిలో కలతలు సృష్టించేందుకే జనసేనలోకి రాక
- ప్రజలను మోసం చేసింది మీరు కాదా అని ధ్వజం
- బాలినేని పెట్టే ఎంగిలి మెతుకుల కోసం పాకులాడొద్దని హితవు
- ప్రజల మనిషి దామచర్ల జనార్దన్‌పై ఆరోపణలు నమ్మరు

సూర్యప్రతినిధి ఒంగోలు

ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీని లేకుండా చేస్తా అని ప్రగల్భాలు పలికిన ఒక వ్యక్తి తన ఉనికి ఎక్కడ ప్రశ్నర్ధకంగా మారుతోందని ఓ మోసగాడితో ప్రెస్‌మీట్ పెట్టడం హాస్యాస్పదమని తెలుగుదేశం పార్టీ నాయకులు రాచగొర్ల వెంకట్రావు, పెద్ది శశికాంత్ భూషణ్, మదన్, అజిమున్నీషి, గోళ్ల వెంకటేశ్వర్లు, ఆళ్ల వెంకటరత్నం అన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల మీద దాడి చేయించి, బ్రాహ్మణుల భూమి లాక్కున్నవాడు నాయకుడా అని ప్రశ్నించారు. ఇలాంటి అసత్య ఆరోపణలు చేసే వారు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే జనార్దన్‌పై విమర్శలు ప్రజలు నమ్మబోరని పేర్కొన్నారు. బాలినేని ఏమ్మెల్యేగా ఉన్నప్పుడు అవినీతి అక్రమాలు, భూకబ్జాలు, దోపిడీలు, గ్రానైట్ వ్యాపారులపై బెదిరింపులు, వైసీపీ కార్పొరేటర్ల ద్వారా అసభ్యపదజాలంతో మాట్లాడించిన వ్యక్తి నాయకుడేరా అని ప్రశ్నించారు. దామచర్ల జనార్దన్ చేసిన అభివృద్ధి మీ జీవితంలో ఎప్పుడైనా చేసారా అని ప్రశ్నించారు. చిల్లర కోసం అడుకున్నే వ్యక్తి చేసే ఆరోపణలు ప్రజలు ఎవరూ పట్టించుకోరన్నారు.

టిడిపి నాయకులు మాట్లాడుతూ బాలనాగేంద్ర ఇండైరెక్ట్‌గా వైసీపీకి సపోర్ట్ చేస్తున్నాడన్నారు. మేము జనసేన మేము కూటమి ప్రభుత్వంలో ఉన్నామని గొప్పలు చెప్పుకుంటూ అనవసర రాద్ధాంతం

మిగతా 3లో

## యువతీ, యువకులు లక్ష్యంతో ముందుకెళ్లాలి

**మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రత్యేక జాబ్‌మేళా**

**ఎలక్ట్రికల్ బైక్‌లు, ఆటోలు పంపిణీ చేసిన కలెక్టర్ తమీమ్ అన్సారియా**

ఒంగోలు, మేజర్‌న్యూస్: నేటి యువత ఉద్యోగం అందుకునే స్థాయి నుంచి ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం ఒంగోలులోని నాగార్జున డిగ్రీ కళాశాలలో మెప్మా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెప్మా స్వయం సహాయక సంఘాల సభ్యుల పిల్లలకు ప్రత్యేకంగా జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్‌మేళాలో కలెక్టర్ మాట్లాడుతూ మెప్మా సభ్యులకు ప్రత్యేకంగా జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమన్నారు. నిరుద్యోగ యువత జాబ్ మేళా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగం అందుకునే స్థాయి నుండి ఉద్యోగాలు అందించే స్థాయికి ఎదగాలని సూచించారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందన్నారు. ఆ దిశగా ఉద్యోగం విషయంలో కూడా



యువతీ, యువకులు ఒక లక్ష్యం, సంకల్పంతో ముందుకు సాగాలన్నారు. జీవితంలో ఏదైనా సాధించాలనే సంకల్పం, లక్ష్యం ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని సూచించారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్‌మేళా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో ప్లేస్మెంట్ రాకపోతే నిరాశ చెందక మరింత పట్టుదలతో సంకల్పంతో కృషి చేస్తే రానున్న రోజుల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని, కష్టపడితే ఫలితం ఉంటుందనే విషయాన్ని యువత కచ్చితంగా గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వర రావు, మెప్మా పిడి శ్రీహరి, జిల్లా స్కిల్ డెవెలప్మెంట్ అధికారి రవితేజ, నాగార్జున డిగ్రీ కళాశాల చైర్మన్

మిగతా 3లో

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## పారిశుధ్యంపై తనిఖీ చేసిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పురపాలక సంఘం కమిషనర్ జి రఘునాథరెడ్డి పట్టణ పారిశుద్ధంపై తనిఖీలు నిర్వహించారు. మచ్చ వారి పాలెం వద్ద త్రవ్వ కాలవ పూడికతీత పనులను సానిటరీ ఇన్స్పెక్టర్ కరుణ తో కలిసి పర్యవేక్షించారు. సూర్యలంక రోడ్డులో శ్రీ చైతన్య కాలేజీ వద్ద నుండి బాపట్ల వ్యవసాయ కళాశాల వరకు మురుగు కాలవలోని పూడిక తీత పనులను తనిఖీ చేశారు. అన్నా క్యాంటీన్ ను పరిశీలించి నిర్వహణ రికార్డుల ను తనిఖీ చేశారు. నిర్వహణదారులకు పలు సూచనలు చేశారు. అక్కడికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి కల్పించిన సౌకర్యాల పై వారి అభిప్రా యం తీసుకున్నారు. ఉప్పరపాలెం రోడ్డులోని పూర్వపు తహసీల్దార్ గృహ సముదాయం స్థలాన్ని పరిశీలించి పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.

## అహల్యబాయి హెూల్కరు జయంతి సభ



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణంలోని భావనారాయణ స్వామి గుడి పక్క వీధిలో అహల్య బాయి జయంతి సభను నిర్వహించారు విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు బండ్రెడ్డి రజని. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ మరాఠాలు పరిపాలించిన మాల్వా సామ్రాజ్యపు హెూల్కరు వంశ రాణి. రాజమాత అహల్యాబాయి మహారాష్ట్రలోని అహ్మద్ నగర్ ప్రాం తానికి చెందిన చొండి గ్రామంలో జన్మించారు. ఆమె తన పరిపాలన కాలం లో హిందూ మత కార్యకలాపాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి పేరొం దారు అని తెలియజేశారు. కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల వద్దే నిత్యావసరాలు అందజేత



నగరం, మేజర్న్యూస్: వినియోగదారులకు ప్రతి నెలా అందజేసే పిడిఎస్ రైస్, ఇతర వస్తువులను జూన్ నెల 1వ తేదీ నుంచి సరఫరా చేసే వాహనాలు ఉండవని, ఆయా రేషన్ డీలర్ల వద్దకు వినియోగదారులు వెళ్ళి నిత్యావసరాలు తీసికోవాలని మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. శనివారం మండల తహశీల్దారు కార్యాలయంలో మండలంలోని నిత్యావసర వస్తువులు సరఫరా చేసే డీలర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వారికి, దివ్యాంగులకు మాత్రమే బియ్యం డోర్ డెలివరీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు ఎన్. సత్యనారాయణ ఆయా గ్రామాల నిత్యావసరాల సరఫరా డీలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో రేపల్లె ఆర్డీఓ పూజలు



పిట్టలవానిపాలెం, మేజర్న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ బగళాముఖీ అమ్మవారి ఆలయం దర్శనానికి ఆర్డిఓ రేపల్లె రామలక్ష్మి తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరి వెంట పిట్టలవానిపాలెం ఎమ్మార్వో డి.వెంకటేశ్వరరావు, వీఆర్వో అరుణ పాల్గొన్నారనీ దేవస్థానం కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఈ విద్యా సంవత్సరానికి అందుబాటులోకి తేవాలి: ఎమ్మెల్యే



బాపట్ల, మేజర్న్యూస్: స్థానిక పురపాలకు ఉన్నత పాఠశాలలో 1 కోటి 48 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న తరగతి భవనాల పనులను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ హై స్కూల్ కి అదనపు తరగతి గదులు మంజూరు చేయడం జరిగిందని, నిర్మాణంలో ఉన్న సమయంలో ఎలక్షన్ కోడ్ రావడం వలన పనులు ఆగిపోయాయి తెలిపారు. అప్పటి ఎన్నికల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వైసీపీ ప్రభుత్వం ఈ తరగతి నిర్మాణాలను కక్షపూరితంగా పూర్తిగా పక్కన పెట్టిందని అన్నారు. 5 సంవత్సరాల కాలంలో కనీసం పట్టించుకోలేదు అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఈ విషయాన్ని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టి కి తీసుకువెళ్లగా గత డిసెంబర్ లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పేరెంట్స్ టీచర్ మీటింగ్ బాపట్ల వేదికగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అసంపూర్ణంగా ఉన్న భవనాన్ని పరిశీలించి నిధులు మంజూరు చేశారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ఆరంభంలోనే పూర్తి చేసి పిల్లలకు అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ డైరెక్టర్ నాగిరెడ్డి, మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కరాటే క్రీడాకారుడు దివ్యతేజను సన్మానించిన తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: మాజీ సైనికుడు కుటుంబ సభ్యులను సన్మానించి అభినందించారు. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. స్థానిక విజయలక్ష్మి పురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొని కరాటే క్రీడాకారుడు దివ్య తేజా ను కుటుంబ సభ్యులను సన్మానించారు తాండ్ర సాంబశివ రావు. ఈ సందర్భంగా తాండ్ర మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూణేలో మే నెల 16 నుండి 22 వరకు జరిగిన నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించడం గర్వకారణం అన్నారు. ఇలాంటి ప్రతిభ కలిగిన క్రీడాకారుల ను ప్రభుత్వం ఆదుకొని ప్రోత్సహిస్తే రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు వస్తాయని తెలిపారు. బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో దివ్య తేజ కరాటే మాస్టర్ గా కూడా ఎంతోమంది విద్యార్థులను కూడా, కరాటే లలో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ పేరు పొందడం శుభపరిణామని తెలియజేశారు. దివ్య తేజ మాజీ సైనికుల కుటుంబానికి చెందిన వ్యక్తి కావటం గర్వకారణం అని కొనియాడారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు అదే రాఘవా దేవి, అదే కిషోర్ లను మర్యాద పూర్వకంగా సన్మానించారు. బాపట్ల మాజీ సైనికుల అసోసియేషన్ సభ్యులను ఈ సందర్భం గా అభినందించారు. బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి, సెక్రటరీ కరీముల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరిరావు, మాజీ సైనికులు దుర్గారావు, రజాక్, ఆంజనేయులు, పసుపులేటి ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయం 2.0 అవగాహన




బాపట్ల రూరల్ మేజర్ న్యూస్: జిల్లాను సారా రహితంగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా నవోదయం 2.0 గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు బాపట్ల జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్చార్జి అధికారి బి వెంకటేశ్వర్లు. నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శనివారం బాపట్ల మండలం గాదె వెంకటరెడ్డి నగర్ లో సి ఏ ఆర్ ఇ ( కేర్ - కమిటీ ఫర్ ఆల్కహాల్ అవేర్నెస్ , రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్) అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఒంగోలు ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె. విజయ ఆధ్వర్యంలో మద్యపాన వ్యసనం వల్ల దుష్ఫలితాలు దానివలన సమాజంలో ఎదురయ్యే సమస్యలు వ్యసన విముక్తికి గల అవకాశాలను తెలియజేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇంచార్జ్ అధికారి బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యపాన వ్యసనం వల్ల వ్యక్తులు కుటుంబము ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక ఇబ్బందులను, విముక్తి కొరకు వారికి అందించే మద్దతు గురించి వివరించారు. జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధికారి డాక్టర్ ఎన్ మోసేష్ కుమార్ మాట్లాడుతూ మద్యపానం వలన కలిగే ఆరోగ్య సమస్యలు ఇబ్బందులు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి గోపీనాథ్, డి ఎస్ సి డబ్ల్యూ ఈ ఓ సీనియర్ అసిస్టెంట్ వై శ్రీనివాసరావు, డి.ఎస్.టి డబ్ల్యూ ఓ సీనియర్ అసిస్టెంట్ ఐ వి బ్రహ్మం, ఎస్ జి ఎం టీచర్ జి అజంతా రాణి, ఎంఈఓ సి ఆర్ ఎం టి ఇందిరా, సైకాలజిస్ట్ పిన్ని బోయిన శ్రీమన్నారాయణ, ప్రోహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్లు దేవర. ప్రభుదాస్, ఏ.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో చెత్తా చెదారం లేకుండా తొలగించాలి

నగరం, మేజర్న్యూస్: వర్షాకాలం వచ్చినందున ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాల్లో చెత్తా చెదారం లేకుండా ఎప్పటి కప్పుడు తొలగించాలని ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పెద్దవరం, తోటపల్లి, జిల్లేపల్లి, ధూళిపూడి నార్త్ గ్రామ పంచాయితీల్లో అవగాహన సభలు నిర్వహించారు. వర్మీ కంపోస్టు షెడ్లు నిర్వహణ ద్వారా ఆదాయ వనరులు పెంపొందించుకోవచ్చని, హరిత వాహనాల నిర్వహణ, మంచినీటి సరఫరా లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదన్నారు. ఈ నెల 30 తేదీ వరకు స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంపై అవగాహన సభలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 26న కొలగానివారిపాలెం, పమిడిమర్రు, అద్దంకివారిపాలెం, ధూళిపూడి సౌత్ గ్రామాల్లో, 27న సజ్జావారిపాలెం, ఉల్లిపాలెం, మంత్రిపాలెం, అల్లపర్రు గ్రామాల్లో సభలు జరుగు తాయన్నారు. 28న వెనిగళ్ళవారిపాలెం, ఏలేటిపాలెం, న్యూఅంబేడ్కర్ నగర్, బెల్లంవారిపాలెం, బోరమాదిగపల్లి గ్రామా ల్లో, 29న ఈదుపల్లి, నగరం, మీసాలవారిపాలెం, తాడివా కవారిపాలెం గ్రామాల్లో, 30న పెదమట్లపూడి, చినమట్లపూ డి, పూడివాడ, సిరిపూడి గ్రామాల్లో జరిగే సభల్లో మండలంలోని అందరు అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొనాలని శ్రీనివాసరావు తెలిపారు.

## రేషన్ షాపు వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: జూన్ నెల నుంచి రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ రేషన్ డీలర్ల వద్ద పంపిణీ చేయడం జరుగుతుందని తహసిల్దారు సుశీల తెలియజేశారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ ఒకటో తేదీ నుంచి గతంలో మాదిరి రేషన్ షాప్ డీలర్ల వద్ద కార్డుదారులు నిత్యవసర సరుకులు తెచ్చుకోవాలన్నారు. రేషన్ డోర్ డెలివరీ విధానం ద్వారా అందరికీ నిత్యవసర సరుకులు అందటం లేదనే ఆలోచనతో ప్రభుత్వం పాత విధానాన్ని అమలు చేస్తుందన్నారు.ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ షాపులు వద్దకెళ్లి రేషన్ కార్డు ద్వారా లభించే నిత్యవసర సరుకులు పొందుకోవచ్చునన్నారు.రేషన్ డీలర్లు షాప్ కు సంబంధించిన కార్డుదారుల వివరాలు,సరుకుల పట్టిక తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వికలాంగులకు రేషన్ షాప్ కు రాలేని వారికి డీలర్లే సరుకులు డోర్ డెలివరీ చేయాలని సూచించారు.రేషన్ షాపు దారులందరూ ఈ పై విధానాల పాటించి నిత్యవసర సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని తహసీల్దారు తెలియజేశారు.






# యోగా సాధనపై అవగాహన కల్పించాలి

**మొదటి పేజీ తరువాయి** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావులతో కలసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21న నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖపట్నంలో జరుపుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పాల్గొనుచున్నారని, ఈ కార్యక్రమంలో 5 లక్షల మంది ప్రజలు పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగా మంత్‌గా రాష్ట్ర వ్యాప్తంగా జరుపుకుంటున్నామన్నారు. అందులో భాగంగా జిల్లాలో 10 లక్షల మందికి యోగా సాధనపై అవగాహన కల్పించేలా జిల్లా వ్యాప్తంగా రోజుకొక కార్యక్రమంతో యోగ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో, మండల కేంద్రాల్లో ఒక రోడ్డును యోగ రోడ్డు గా ప్రకటించి ఆ రోడ్డులో ప్రతి రోజు ఉదయంయోగపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ యోగా సాధన చేసేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగాను జీవన విధానంగా అలవర్చుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో 100 మంది మాస్టర్ ట్రైనర్స్‌ను గుర్తించి వారికి ఓరియంటేషన్ కార్యక్రమాలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు వివరించారు. అలాగే మండల స్థాయిలో 200 మంది ట్రైనర్స్‌ను గుర్తించి వారికి ఓరియంటేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యోగాలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, మునిసిపల్ శాఖ సిబ్బంది, యోగ సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# యువతీ, యువకులు లక్ష్యంతో ముందుకెళ్లాలి



**మొదటి పేజీ తరువాయి** రాంప్రసాద్ ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యాన్ని పెంపొందిచుకుంటూ వచ్చిన ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని వారు సూచించారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 40 ప్రైవేట్ కంపెనీలు పాల్గొనగా, 1200 నిరుద్యోగ యువత తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో 10 ఎలక్ట్రికల్ బైక్‌లను, 10 ఎలక్ట్రికల్ ఆటోలను స్వయం సహాయక సంఘాల సభ్యులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా, నగర మేయర్ గంగాడ సుజాతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెట్నల్ సిఈఓ శ్రీమన్నారాయణ, జిల్లా అర్బన్ సమాఖ్య ప్రతినిధి భారతి, స్వయం సహాయక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జడ బాలనాగేందర్‌పై టిడిపి క్యాడర్ ఫైర్

**మొదటి పేజీ తరువాయి** చేస్తున్నాడన్నారు. బాలినేని శ్రీనివాస్ రెడ్డి ఎంగిలి మెతుకులు తినే బాలనాగేంద్ర, రియల్ ఎస్టేట్ వ్యాపారంలో చాలా మందిని మోసం చేసి ఊరు వదిలిపెట్టి వెళ్లిన చరిత్ర నీది కాదా అని గుర్తుచేశారు. బ్యాంకులో ఉన్న స్థలాలు పొలాలు తక్కువ ధరకే ఇస్తానని మాయమాటలు చెప్పి చాలా మంది దగ్గర డబ్బులు తీసుకుని మోసం చేశాడని ఆరోపించారు. డొక్కా సీతమ్మ క్యాంటీన్ పేరుతో అనేకమంది డోనర్స్ దగ్గర లక్షల్లో డబ్బులు తీసుకుని స్వాహా చేసిన విషయం నిజం కాదా అని ప్రశ్నించారు. మీ పార్టీ పెద్దలు నిన్ను తిట్టి నీవు ఒక పెద్ద చీటర్ అని దూరం పెట్టడం వాస్తవం కాదా అన్నారు. నీవు నీ స్థాయి మరచి దామచర్ల జనార్ధన్‌పై అవాకులు చవాకులు మాట్లాడితే ఒంగోలు ప్రజలు నీకు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్స్ హోల్డర్స్ దగ్గర లిక్కర్ సిండికేట్ చేయించి మూడు కోట్లు పైన వసూలు చేసిన చరిత్ర బాలినేని శ్రీనివాసరెడ్డిదని, ఎర్రజర్ల కొండ తవ్వి తన బావమరిది పిల్లలకి రూ.40 కోట్ల మేర మట్టిని తోలుకొని నీ అనుచరులతో కోట్ల రూపాయలు మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకోవడం వాస్తవం కాదా అన్నారు. 2019 నుంచి 2024 దాకా బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలు నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా భ్రష్టు పట్టించారని ధ్వజమెత్తారు. ప్రజల సమస్యలను అయిదేళ్లు గాలికొదిలేసి అక్రమ సంపాదన ధ్యేయంగా పనిచేశారని దుయ్యబట్టారు. ప్రస్తుతం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు పరిపాలన గాడిలో పెడుతున్నారని తెలిపారు.

# రైతులు అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

**మొదటి పేజీ తరువాయి** ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కంపెనీలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. కంపెనీల వద్ద సిబ్బంది లేకపోతే ప్రభుత్వ సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. వేర్ హౌసింగ్ గోడౌన్లను వినియోగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సంక్షోభం నుంచి రైతులను బయటకు తెచ్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మంత్రి అచ్చంనాయుడు చెప్పారు. కంపెనీలు కథలు చెప్పడం మాని రైతులకు మేలు చేసే ఉద్దేశంతో స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరారు. కంపెనీలు స్పందించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారనే విషయాలను గుర్తించాలన్నారు. బయ్యర్లుగా ఉన్న కంపెనీలు ఫోన్ చేసినా స్పందించడం లేదని, ఇలా వ్యవహరిస్తే ప్రభుత్వం ఉపేక్షించబోదని స్పష్టం చేశారు. సాధారణంగా 25 మిలియన్ కిలోల పొగాకు సాగు చేయాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 75 మిలియన్ కిలోల పొగాకు సాగు చేపట్టినట్లు తెలిపారు. ఇదే క్రమంలో అంతర్జాతీయ మార్కెట్లో కొంత డిమాండ్ తగ్గడమే సంక్షోభానికి కారణమని వివరించారు. మిర్చి, కొబ్బరి, బ్లాక్ బర్లీ, మామిడి పంటలు సంక్షోభంలోకి కూరుకుపో పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సంక్షోభంలో ఉన్న రైతులకు ధైర్యం కల్పించాలి, వారి కొరకు కంపెనీలు బాధ్యతతో ముందుకు రావాలని కోరారు. రైతు పక్షపాత ప్రభుత్వంగా రైతుల వెంట నిలిచిందన్నారు. ఆత్మహత్యల మాట ఈ ప్రభుత్వంలో వినపడరాదన్నారు. ధరల స్థిరీకరణ నిధికి రూ.130కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇటీవల సంక్షోభంలోకి వెళ్లిన టమోటా రైతులను ఆ నిధి నుంచి ఆదుకున్నామన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని, రైతులు ధైర్యంగా ఉండాలని ఆయన సూచించారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను బయ్యర్లు రేపటి నుండే కొనుగోలులు ప్రారంభించాలన్నారు. ఇలాంటి పరిస్థితి రానున్న రోజుల్లో కనిపించరాదని, ప్రత్యామ్నాయ పంటల వైపుకు రైతులు వెళ్లేలా వ్యవసాయ శాఖ అధికారులు చైతన్య పరచాలన్నారు. సంక్షోభం లాంటి ఇబ్బందులు వచ్చినప్పుడే రైతులను ఆదుకోవాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కంపెనీల ప్రోత్సాహంతోనే బ్లాక్ బర్లీ పొగాకును రైతులు సాగు చేశారని, చివరి ఆకు వరకు కొనేలా ప్రభుత్వం బాధ్యత వహిస్తుందన్నారు. ఆత్మహత్యలు అనే మాట వినపడరాదు, అలాంటి ఆలోచన రైతుల్లోకి రాకూడదన్నారు. రైతుల పక్షాన ప్రభుత్వం నిలిచిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, ఈ నేపథ్యంలో కంపెనీలు ముందుకు రావాలి కోరారు. సమస్యల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన బాధ్యతను గుర్తించాలన్నారు. వచ్చే ఏడాది పొగాకు పంట సాగు తగ్గించేలా అధికారులు ప్రణాళికలు పొందించుకోవాలన్నారు. రైతుల బాగుంటేనే కంపెనీలు బాగుంటేనే మీరూ ఇలా ఒకరికొకరు సంయమనంతో ముందుకు సాగాలన్నారు. ప్రాసెసింగ్ ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని, మంత్రి ప్రకటించడంతో ఐటిసి 10 మిలియన్ కు మించి కొనుగోలు చేయాలని, జిపిఐ కంపెనీ 20 మిలియన్లకు పైగా కొనుగోలు చేయాలన్నారు. అలాగే మిగిలిన కంపెనీలు లక్షాలకు మించి పొగాకు కొనుగోలు చేపట్టాలన్నారు. బయ్యర్లు ముందుకు వచ్చి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన వివరించారు.













సంక్షోభంలో ఉన్న రైతులను ప్రభుత్వం కాపాడుతుందని, ఆఖరి కిలో సైతం పొగాకు కంపెనీలు కొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్ హామీ ఇచ్చారు. రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేపిస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చిందన్నారు. రైతుల శ్రమను ప్రభుత్వం గుర్తించిందన్నారు. మంచి ధరలతో రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు.

పొగాకు రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. మంత్రి ప్రకటించిన ధరలతో కంపెనీలు ముందుకు వచ్చి పొగాకు పంటను కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియ, ధరల అమలుపై నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. ప్రభుత్వం కేటాయించిన మేరకు కంపెనీలు కొనుగోలు చేస్తున్నాయా లేదా నిరంతరం పరిశీలిస్తామన్నారు.

సంక్షోభంలో ఉన్న పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. రెండు గ్రేడ్లతోనే పొగాకు కొనుగోలు జరగాలన్నారు. పర్యవేక్షణ సెల్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం చేపట్టే విధి విధానాలను ఆయన వివరించారు. రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా కంపెనీలు ముందుకు రావాలని ఆయన కోరారు.





## రైతుల ఆవేదన

లోగ్రేడ్ పొగాకు కొనుగోలు చేయకుండా, గతంలో ఇచ్చిన ధరలు కల్పించకుండా బయ్యర్స్, కంపెనీలు మమ్మల్ని దారుణంగా నష్టం వచ్చేలా చేసి మోసం చేశారంటూ మంత్రుల వద్ద ముఖాముఖిలో ఇంకొల్లు దుద్దుకూరు రైతులు హరిబాబు, వాసుబాబు, కె.వెంకట సుబ్బారావు, సూది సుబ్బారావు, మహిళా రైతు రమాదేవి, జె.పంగులూరు మండలం రైతులు రావూరి రమేష్‌బాబులు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఒక్క పర్చూరు నియోజకవర్గంలోనే వెయ్యి కోట్ల విలువ చేసే పొగాకు నిల్వలు ఉండిపోయాయంటూ మంత్రులు దృష్టికి తీసుకువచ్చారు. రెండు రూపాయల వడ్డీతో అప్పులు తెచ్చి 36 లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పొగాకు పంటను సాగు చేసామన్నారు. కానీ నేడు అసలు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చొరవ చూపి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. మీరు పండించిన వైట్ బ్లాక్ బర్లి పొగాకునంత మేమే కొంటామని ఇతర కంపెనీలకు ఇవ్వవద్దంటూ తమతో ఒప్పందం కుదుర్చుకున్న ఐటీసీ కంపెనీలు ఇప్పుడు గిట్టుబాటు ధరలు కల్పించకుండా చేతులెత్తేసి నిట్టనిలువునా ముంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్కసారి తమను ప్రభుత్వం ఆదుకుంటే ఇక రాబోయే కాలంలో తాము పొగాకు పంటలు వేయమనీ ఈ మాయదారి కంపెనీలను తాము నమ్మమంటూ మంత్రుల ఎదుట రైతులు వాపోయారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీరావు, టుబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, ఈడి విశ్వస్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి సురేష్, సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయకుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్‌బాబు, మార్క్ ఫెడ్ అధికారి కరుణ, ఉద్యాన శాఖ ఏడి జెన్నమ్మ, 20 కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## ఆలయాన్ని సందర్శించిన కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భగలాముఖి అమ్మవారి ఆలయానికి కేంద్ర మాజీ మంత్రివర్యులు ప్రస్తుత టీటీడీ బోర్డు మెంబర్ డాక్టర్ పనబాక లక్ష్మీ విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారి ఆలయ విశేషాలు తెలుసుకొని ఈ ఆలయం చాలా ప్రసిద్ధిగాంచిన ఆలయం కనుక మాస్టర్ ప్లాన్ తయారు చేయించుకుని తన దగ్గరకు వచ్చిన యడల టిటిడి పాలకమండలిలో ఈ అంశము ప్రస్తావిస్తానని హామీ ఇచ్చారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహ మూర్తి ఆధ్వర్యంలో ఆలయం తరఫున వేద ఆశీర్వచనం జరిపించి దృశ్యాలువా పూలహారము, అమ్మ వారి జ్ఞాపిక చిత్రపటం అందించి సత్కరించారు. మండల పట్టణ టిడిపి అధ్యక్షులు ఎండి అఫజల్, గొలపల శ్రీనివాసరావు సీనియర్ టిడిపి నాయకులు భవనం బసివిరెడ్డి, కలకోట చక్రధర రెడ్డి, మద్దాల డేవిడ్, ఆరిఫ్, లేళ్ల. వెంకటప్పయ్య, మాజీ సర్పంచి మంతెన రామచందర్ రాజు పాల్గొన్నారు.

## సబ్‌జైలును తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ జైలును ప్రకాశం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ,సీనియర్ సివిల్ జడ్జి యస్.కె.ఇబ్రహీం షరీఫ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విచారణ ఖైదీల కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో జరుగుతున్న సంఘటనల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి విషయంలో తగిన జాగరూతతో మెలగాలన్నారు. ఆవేశం అనర్థాయ కమన్నారు. చట్ట వ్యతిరేక పనులు చేసినప్పుడు శిక్షార్హులు అవుతారన్నారు. న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచి తంగా న్యాయవాదిని పొందవచ్చని తెలిపారు. అరెస్ట్, బెయిల్ గురించి అవగాహన కల్పించారు. విచారణ ఖైదీల కు అం దుతున్న సదుపాయాల గురించి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న ఆహారం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర, గిద్దలూరు సబ్ జైల్ సూపరింటెండెంట్ యు.లిం గారెడ్డి, న్యాయవాది కె.రవి ప్రకాష్ బాబు, జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కదిరి పార్థసారధి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామంలో పాశంవెంకటేశ్వర్లు ఆదినారాయణమ్మ దంపతుల కుమారులు పాశం శ్రీనివాసులు గురుపావని అదేవిధంగా పాశంసురేష్ కావ్యల వివాహ వేడుకల్లో కదిరి బాబు రావు విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, పలువురు గ్రామస్థులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారథి, గ్రామ ప్రము ఖులు వాకా ఆదినారాయణ, యన్.వెంకటనారాయణ, పలువురు గ్రామస్థులు, పాశంవారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమం కోసం నిబద్ధతతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, ముందుకు సాగుతున్నదని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. కనిగిరి నియోజకవర్గంలో వివిధ అనారోగ్య సమస్యలతో ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో సిఎం ఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న 51 మంది లబ్ధిదారులకు రూ 50,14,225 విలువైన చెక్కులను మంత్రి, ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు గొప్ప ఆశ్రయం అవుతోందని పేర్కొన్నారు .అనేక మంది ఆర్థికంగా బలహీనంగా ఉన్న రోగులకు ఈ సహాయ నిధి ఎంతో ఉపశమనంగా మారుతుందన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వానికి ధ్యేయమని నాయకులు పునరుద్ఘాటించారు. అవసరమున్న ప్రతి పేదవానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు బాలు ఓబుళరెడ్డి, పచ్చవ రమేష్, ఇర్రి కోటిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు, మెడిబలిమి వెంకట్రావు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కరేడులో అమృతధార వాటర్ ప్లాంటు ప్రారంభం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరేడు గ్రామంలో అమృత ధార వాటర్ ప్లాంట్‌ను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజలు అనంతరం స్విచ్ ఆన్ చేసి మహిళలకు స్వయం గా బిందెలతో నీటిని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతమైన కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభి వృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. త్వరలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తారని ఆయన తెలిపారు. ఆగస్టు నుంచి మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పి స్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచి సేవా దృక్పథం కలిగిన పెద్దలు మనకు ఎంపీగా ఉండటం మన ప్రాంత అదృష్టమని ఎమ్మెల్యే తెలిపారు. వాటర్ ప్లాంట్ ద్వారా దాదాపు 2వేల మందికి ప్రయోజనం ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తు న్నారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిపించిన కందుకూరు నియోజకవర్గం అభివృద్ధి చేయడమే తన ముందున్న ఏకైక లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కన్నా ప్రసాద్, పోలుబోయిన శ్రీనివాసులు, మెట్ట శ్రీనివా సుల రెడ్డి, రాంబాబు, చెంచురామిరెడ్డి మండలంలోని గ్రామ పార్టీ అధ్యక్షులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు, మహిళలు పాల్గొన్నారు.



# చెన్నారెడ్డిపల్లెలో హనుమాన్ జయంతి వేడుకలు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ ంలో హనుమాన్ జయంతి వేడుకలు ఆలయ కమిటీ అధ్యక్షులు అరికట్ల వెంకట నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు ఓరుగంటి పవన్ శర్మ, ఓరుగంటి శ్రీరామ్ శర్మ వేద మంత్రాలతో గణపతి పూజ, పుణ్యాహ వాచనం, పంచామృత అభిషేకం, ఆకుపూజ, మహానైవే ద్యం, మహా మంగళహారతినిర్వహించారు స్వామి వారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ శోభ యాత్ర నిర్వహించారు స్వామి వారి వద్ద పూజ నిర్వహించిన లడ్డు వేలం పాట నిర్వహించగా కోటపాటి బ్రదర్స్ 45 వేలరూపాయలకు వేలం పాట ద్వారా కైవసం చేసుకున్నారు. అనంతరం ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్స వం నిర్వహించారు వివిధ వేషధారణతో నృత్య కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.





## గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే విజయ్ కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కొత్తపట్నం రోడ్డు, పులి వెంకటరెడ్డి కాలనీలో శనివారం సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఉపాధ్యాయురాలు మేరీ సునీత దంపతుల నూతన గృహప్రవేశ వేడుకల్లో సంతనూతలపాడు శాసనసభ్యులు బివిఎన్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, మాజీ ఎంపీపీ దుంపా చెంచి రెడ్డి, సర్పంచులు దర్శి నాగమణి, సంతనూతలపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, సంతనూతలపాడు తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి ఈ సందర్భంగా ఎంపీడీవో సురేష్ బాబు దంపతులను పలువురు సత్కరించారు.

## పెన్నాల యల్లమ్మతల్లి ప్రతిష్ఠ పూజల్లో సర్పంచ్ పందిళ్ళ నాగమణి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని పెదరాజుపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ పందిళ్ళ నాగమణి యల్లయ్య దంపతులు నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండల టి.చేరువుపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన పెన్నాల యల్లమ్మతల్లి దేవస్థానం నందు విగ్రహప్రతిష్ఠ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం జరిగిన హోమపూజల కార్యక్రమంలో సర్పంచ్ నాగమణి యల్లయ్య దంపతులు, పలువురు ఉభయదాతలు పాల్గొని పూజలు చేసి అనంతరం మేళతాళాలు వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించి తదుపరి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పరిసర గ్రామాల నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ప్రమాద భీమా



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు అండగా ఉండేందుకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా ముందుంటుందని వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం భట్టిప్రోలు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ అన్వర్ ఆలీ(వలి) ఇటీవల ప్రమాదావశాత్తు మరణించారు.ఆయన తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారు.విషయాన్ని భట్టిప్రోలు పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఆనందబాబు ఇందుకు సంబంధించి ప్రమాద భీమా రూ 5,00,000 లను బాధితులకు మంజూరు చేయించారు. ఈ మేరకు చెక్కును వారి కుటుంబ సభ్యులకు ఆనందబాబు శనివారం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబాతో పాటు మృతుని భార్య సాబీరున్నిసా,ఇస్మాయిల్ బేగ్,హసన్ బేగ్,సాంబయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.






# తెలుగుజాతి చైతన్యానికి ప్రతీక తెలుగుదేశం

కడప వేదికగా జరగనున్న మహానాడు చరిత్ర పుటలలో నిలిచిపోతుంది

కోటి సభ్యత్వాల చరిత్ర కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీ : డాక్టర్ లలిత్ సాగర్

క్రమశిక్షణకు మారు పేరు టిడిపి మాజీ ఎమ్మెల్యే పాపారావు

సభ్యత్వ నమోదులో రికార్డు సృష్టించిన టిడిపి

కడప మహానాడుకు తరలి రావాలని టిడిపి శ్రేణులకు యువనేత కడియాల పిలుపు

దర్శి, మేజర్‌న్యూస్: తెలుగోడి వేడుక మహానాడు, తెలుగుజాతి నవ నారా న తొణికి సలాడేచైతన్య నికి ప్రతీక తెలుగుదేశం పార్టీ అని కడపలో ఈ నెల 27, 28, 29న జరిగే మహానాడుకు తరలిరావాలని టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ కోరారు. దర్శిలోని గొట్టిపాటి లక్ష్మీ మేడం నివాసం వద్ద జరిగిన శనివారం జరిగిన సమావేశంలో ఈనెల 27, 28, 29 కడపలో జరిగే మహానాడు కు దర్శి నియోజకవర్గం నుండి భారీగా తరలి రావాలి అని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ సాగర్ మాట్లాడుతూ కడప వేదికగా జరగనున్న మహానాడు చరిత్ర పుటోలు నిలిచిపోతుందన్నారు. కోటి సభ్యత్వాలు చరిత్ర గల ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని డాక్టర్ సాగర్ అన్నారు. క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీని మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ తిండి రాజేష్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లబోతుల వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలోని దొనకొండ, కురిచేడు, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, పిడతల నేమిలయ్య, మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వర రెడ్డి, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు చిన్నా, నియోజకవర్గంలోని టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అభివృద్ధిలో రైతులే కీలకం



బల్లికురవ, మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతుల పాత్ర ఎంతో కీలకమని మాస్టర్ ట్రైనర్ సిహెచ్ అప్పారావు అన్నారు. శుక్రవారం బల్లికురవ రైతు సేవా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ నవధాన్యాల సాగుపై మహిళా సంఘాలకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించే ఆదర్శ రైతులను సన్మానించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్ అప్పారావు మాట్లాడుతూ దేశానికి రైతులే వెన్నెముకలా నిలుస్తున్నారని, వ్యవసాయ రంగ అభివృద్ధిలో రైతుల పాత్ర కీలకమన్నారు. 2025–26 సంవత్సరానికి సంబంధించిన పంటలు రైతులు ఎంత విస్తీర్ణంలో ఏ పంట సాగు చేస్తారో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు సమాచారం అందించాలని అన్నారు. దానివలన పంటకు వచ్చే తెగుళ్ల నివారణకు వ్యవసాయ కార్యకర్తలు సూచనలు, సలహాలు అందజేస్తారని రైతులకు తెలియజేశారు. అనంతరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పిలు కొణిదెన శ్రీదేవి, కె.రాంబాబు, జే.అనూష, ఆదెయ్య, రత్న, మహిళా సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ముద్దుబిడ్డ డా.అంబేద్కర్

### – డాక్టర్ యశ్వంత్ అంబేద్కర్ –

జరుగుమల్లి, మేజర్ న్యూస్ మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో శనివారం సాయంత్రం వావిలేటిపాడు అడ్డరోడ్ నుంచి భారీగా బైకు ర్యాలీ నిర్వహించారు. తొలుత చిత్రపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యశ్వంత్ అంబేద్కర్ ఏర్పాటుచేసిన సభలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాన్ని అడుగుజాడల్లో నడవాలని మరోసారి గుర్తు చేశారు ఇంత అభిమానం ఉన్న ప్రజలు ఎప్పుడు ఎల్లప్పుడూ ఉండాలని మీ అందరి అభిమానంలో అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచిపోతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# రేషన్ బియ్యం సకాలంలో లబ్ధిదారులకు అందించాలి

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు : తాసిల్దార్ గోపికృష్ణ



చీరాల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ బియ్యం పంపిణీను రేషన్ డీలర్లు అందరూ బాధ్యతగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి పంపిణీ చేయాలని తాసిల్దార్ గోపికృష్ణ అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని రేషన్ డీలర్లతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రేషన్ డీలర్లు అందరూ జూన్ 1వ తేదీ నుంచి రేషన్ పంపిణీ ప్రారంభించాలన్నారు. షాపు పరిశుభ్రతతో పాటు పండుగ వాతావరణంలో ప్రజా ప్రతినిధుల ద్వారా షాపు ఓపెన్ చేయించాలన్నారు. కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యూలో ఎక్కువ సేపు నిలబెట్టకుండా త్వరగా రేషన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలి అన్నారు. ప్రతి రోజు ఉదయం 8 నుండి 12 వరకు అలాగే సాయంత్రం 4 నుంచి రాత్రి 8 వరకు బియ్యం పంపిణీ చేయాలి అన్నారు. తూకంలో వ్యత్యాసం లేకుండా సక్రమంగా పంపిణీ చేస్తూ ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ అధికారులు, రెవిన్యూ అధికారులు వచ్చినప్పుడు ఆన్లైన్ నిల్వలకు భౌతిక నిల్వలకు సరిపోయేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే రేటు కన్నా అదనంగా వసూలు చేయకూడదని ఒక డీలరు ఒక షాపు మాత్రమే చేయాలన్నారు. ప్రతిరోజూ ఉదయం డిస్ట్రిబ్యూషన్ స్టార్ట్ చేసి గ్రూపులో ఫోటో పెట్టాలి. ఖాళీ గోతాలు తిరిగి ప్రభుత్వానికి అప్పగించాలి.ఆన్లైన్ నందు గతములో మీకు ఉన్న కీ రిజిస్టర్ ప్రకారం సరి చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న క్లస్టర్ తీసివేస్తున్నారు. ప్రత్యేక అవసరాలు కలిగినవారికి వికలాంగులు,వృద్ధుల లిస్ట్ ప్రతినెల 5వ తేదీ లోపు వాళ్ళ ఇంటికి తీసుకొని వెళ్ళి బయోమెట్రిక్ వేయించుకొని బియ్యం పంపిణీ చేయాలి అన్నారు. అనంతరం పలు అంశాలపై సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పలువురు పాల్గొన్నారు.

## మహానాడుకు మైనారిటీ సోదరులు భారీగా తరలిరావాలి

### జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్



పొదిలి, మేజర్ న్యూస్: కడపలో ఈనెల 27, 28, 29, వ తేదీల్లో జరిగే మహానాడు సభకు మైనార్టీ సోదరులు భారీగా తరలి రావాలని జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ కోరారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించా రన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 9 నెలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించారు.అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీఆర్‌కు దక్కుతుందన్నారు.అదే వరవడిని కొనసాగిస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తూ అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దక్కుతుందని పేర్కొన్నారు.అభివృద్ధి అంటే గుర్తొచ్చేది చంద్రబాబే నని గుర్తు చేశారు.2019 వైసీపీ పాలనను అంతం అందించటానికి సాగిస్తే పాదయాత్ర లేదంటే దండయాత్ర అని యువగలం పాదయాత్రతో చరిత్ర సృష్టించి తనను తాను నాయకుడిగా మలచుకొని పార్టీకి కార్యకర్తలకి అండగా యువ నాయకుడు నారా లోకేష్ నిలుస్తున్నారన్నారు.పార్టీ స్థాపించిన నాటినుంచి మైనార్టీలు పార్టీకి అండగా ఉన్నారన్నారు. 2019–2024 జగన్ అరాచక పాలనలో మైనారిటీలు తెలుగుదేశం పార్టీకి అండగా 2024లో పార్టీ అధికారం రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. మూడు రోజులు పాటు జరిగే మహానాడులో మైనారిటీ సోదరులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## మద్యం వ్యాపారులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు: సిఐ



దర్శి, మేజర్‌న్యూస్: మద్యం వ్యాపారులు సమయపాలన పాటించక పోతే చర్యలు తప్పు అని ఎక్సైజ్ సీఐ కే.శ్రీనివాసరావు హెచ్చరించారు. దర్శి ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ పరిధిలోని ఐదు మండలాల పరిధిలోని మొత్తం 23 మద్యం షాపులలో ప్రభుత్వ నిబం ధనల మేరకు ఎలాంటి అవక తవకలు లేకుండా వ్యాపార నిర్వహణ జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగు తుందని దర్శి సర్కిల్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సీసా మీద ముద్రించిన ఎమ్మార్పీ రేట్లకే మద్యం అమ్మేటట్లు చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలియజేశారు. దాని కోసం ప్రతి మద్యం షాపు ముందు అన్ని రకాల బ్రాండ్లుకు సంబంధించి ఎమ్మార్పీ రేట్లు తెలియ జేస్తూ బోర్డులను ఏర్పాటు చేసి దాని ప్రకారమే మద్యం అమ్మకాలు జరిగేటట్లు చూస్తున్నామన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం షాపులు తెరిచి వ్యాపారం చేసేలా సమ యపాలన పాటించేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. మద్యం షాపులు ప్రక్కనే ఉన్న రూములు లో మద్యం త్రాగటానికి ఎలాంటి అనుమతులు లేవని తెలిపారు. దీని మీద ప్రత్యేక దృష్టి పెట్టి ఇటీవల కాలంలో వాటి పై దాడులు చేసి మొత్తం 21కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ఎవరైనా అక్రమవగా బెల్టు షాపులు నిర్వహించినా, అక్రమమద్యం అమ్మకాలు చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక శాఖ గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శనివారం గ్రంథ పాలకులు జీవి శివారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులచే కథలు చెప్పించుట,పుస్తకములు చదివించుట, చిత్రలేఖనము, చదరంగం నేర్పించుట, వివిధ రకాల ఆటలు ఆడించుట జరిగినది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేతివ్రాత శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. విద్యార్థినీ విద్యార్థులకు చేతివ్రాత సామాగ్రి ఉచితంగా అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ టి.వి.రామకృష్ణారావు, సిహెచ్.తిరుపాలయ్య, హ్యాండ్ రైటింగ్ ట్రైనర్ పాల్గొనడం జరిగినది. ఈ వేసవి సెలవులలో ప్రతిరోజు గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని గ్రంథపాలకులు జి.వి.శివారెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 24 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## నేడు అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా శనివారం గిద్దలూరు శాఖ గ్రంథాలయం నందు పిల్లలకు అవగాహన సదస్సు మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమానికి స్పీకర్లుగా విచ్చేసిన గిద్దలూరు ప్యానల్ న్యాయవాదులు కె.రవి ప్రకాష్ బాబు, మోడి పిచ్చయ్య, చల్లగాలి పోలయ్య, యస్.కె. ఫాజిల్ పిల్లలకు సంబంధించిన వివిధ చట్టముల గురించి వివరించారు. బాల కార్మిక నిర్మూలన చట్టం యంటి యాక్ట్, రైట్ టు ఎడ్యుకేషన్, డిసిప్లిన్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. మీరు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని ప్రతి విద్యార్థి కష్టపడాలని, జీవితంలో తమ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. తప్పిపోయిన పిల్లల దినోత్సవం జరుపుటకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీన్ ఎం.ప్రసన్నకుమారి, రిటైర్డ్ హెడ్మాస్టర్ బి.రామిరెడ్డి, సోషల్ వర్కర్ సయ్యద్ ఫరూక్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాల్లో డబ్బులు మాయం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వీర రామాపురం గ్రామంలో పొదుపు సభ్యుల ఖాతాల్లో తేడాలు డీఆర్‌డిఏ (వెలుగు) మహిళా సమాఖ్య పొదుపు సంఘాల సీసీ సునీత మొదటిసారి పర్యటించి సభ్యుల ఖాతాలు పరిశీలించి సభ్యుల చేత బయో మెట్రిక్ వేయించడం జరిగినది. ఈ సందర్భంగా వీర రామాపురం గ్రామ సమాఖ్యలోని ఒక పొదుపు గ్రూపులో తాము పొదుపు చేసుకున్న డబ్బులు తగ్గాయని సభ్యులు ఆందోళన చెంది బయో మెట్రిక్ వేయుటకు నిరాకరించారు. శని వారం బ్యాంక్ కు వెళ్లి తమ ఖాతా స్టేట్ మెంట్ తీసుకోవాలనుకున్నా సాధ్యం కాలేదని సోమవారం బ్యాంక్ కు వెళ్లి పొదుపు ఖాతా పరిశీలించిన తరువాతే బయో మెట్రిక్ వేస్తామని సీసీకి గ్రూపు సభ్యులు తెగేసి చెప్పారు. అదే విధంగా గ్రామంలోని మరొక గ్రూపు స్త్రీ నిధి లోను కోసం సభ్యులు సంవత్సరం క్రితం డిపాజిట్ కట్టినా ఆ గ్రూపు సభ్యులకు ఇప్పటి వరకు స్త్రీ నిధి లోను ఇవ్వకపోగా మీరు ఉన్నతి లోను బాకీ ఉన్నారని సీసీ సునీత చెప్పటంతో సభ్యులు ఆందోళనతో కూడిన ఆశ్చర్యానికి లోనయ్యారు. మేము ఉన్నతి లోను తీసుకోలేదని ఆగ్రూపు సభ్యులు ఖరాఖండిగా తెలుపడంతో సీసీ నేను చూసి చెప్తానని తెలిపారు.ముందు బాకీ ఉన్నారని సీసీ చెప్పి తర్వాత చూసి చెప్తానని తెలుపటంతో సభ్యులు అనుమానంతో చర్చించు కుంటున్నారు. సమీప కాలంగా వెలుగులో వీకటి కోణాలు జరుగుతున్నాయని అక్కడక్కడ చర్చించుకోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో సీసీ సునీత, వీర రామాపురం గ్రామ వీఓఏ శాంతి ప్రఫుల్లా రాణి, పొదుపు గ్రూపు లీడర్లు సభ్యులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఆర్టీసి ఉద్యోగి నాగయ్యకు ఘన నివాళి



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక కనిగిరిలోని ఎన్జీవో కాలనీకి చెందిన విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి పాపాబత్తిని నాగయ్య(75) హఠాత్తుగా శుక్రవారం మరణించారు. ఆయన మృతదేహానికి మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి స్నేహితులం కలిసి చదువుకున్నాము తెలుగుదేశం పార్టీలో నాకు అండదండగా ఉండి నా గెలుపునకు ఎనలేని కృషి చేశారని అన్నారు కనిగిరి ఆర్టీసీ డిపోలో మెకానిక్‌గా యూనియన్ లీడర్‌గా పనిచేసి ఆర్టీసీ కార్మికుల్లో మంచి పేరు తెచ్చుకున్నారని ఆయన అకాల మరణ తీరనిలోటని అందరి వాడు అందరితో కలిసి మెలిసి మాట్లాడు తుండేవాడని అన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యర్రజాల బాల నారాయణ, ప్రకాశం జిల్లామాల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు, ప్రకాశం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, ఉద్యోగ సంఘాల నాయకులు స్వర్ణ యానాది, రిటైర్డ్ వీఆర్ఓ కలుకూరి వెలుగొండయ్య, ఉపాధ్యాయులు ఆలూరి సిల్వ కుమార్, టిడిపి నాయకులు కోటపాటి శేషయ్య, జిల్లా మాల జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల బాల బాదుర్ల, కనిగిరి మాల జేఏసీ నాయకులు కోటపాటి రమణ, దమ్ము శ్రీనివాసులు, పాపాబత్తిని శ్రీనివాసులు, పాపాబత్తిని రమేష్, బిటిఎ నాయకులు పాపాబత్తిని నాగేశ్వరరావు, పాపాబత్తిని జయరాములు, శెట్టి రామచంద్రయ్య, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ దమ్ము కేశవులు, దమ్ము వెంకటేష్, బాల, మదర్, రిపోర్టర్ కొండ్రు ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు పాపాబత్తిని నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కుడారి రామ్మోహన్, పాపాబత్తిని ఏడుకొండలు, పాపాబత్తిని రాములు, టిడిపి నాయకులు కోటపాటి చిన్న శేషు, ఆత్మకూరి రోశయ్య, కటికల ఆగస్టీన్, సర్పంచి కూడలి అరుణ, దశరథ, కోటపాటి చిన్న శేసు, బండి శ్రీను, పాపాబత్తిని జయరాములు, పాపాబత్తిని లక్ష్మయ్య, పాపాబత్తిని కృష్ణ, ఆత్మమకూరి రోశయ్య, కెసి బాలయ్య, కుడారి కొండయ్య, జొన్నలగడ్డ ధర్మేందర్, దమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా గంగమ్మతల్లి గ్రామోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్‌పురంలోని డిజిపేట రహదారి కెజిబివి సమీపంలోని శ్రీగంగమ్మతల్లి దేవస్థానం తిరుణాళ్ళ ఉత్సవాల సందర్భంగా శుక్రవారం రాత్రి గంగమ్మతల్లి దేవత గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసి అనంతరం ప్రత్యేకంగా పుష్పాలంకరణ చేసిన ట్రాక్టర్ మీద గంగమ్మతల్లి ఉత్సవ విగ్రహాలను నెలకొల్పి అనంతరం ప్రత్యేక పూజలు చేసి గ్రామోత్సవం ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి గ్రామోత్సవంను మేళతాళాలు తప్పెట్లు డీజే బ్బాలు బాణసంచా కాల్పులమధ్య సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ బొల్లావులను నెత్తిన పెట్టుకొని ప్రదర్శనచేస్తూ సీఎస్ పురం పురవీధుల్లో అర్ధరాత్రి వరకు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిఎస్ పురం పరిసర గ్రామాల ప్రజలు భారీసంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలుచేసి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా రెండవరోజు శనివారం అమ్మవారిని అలంకరించి దేవస్థానం ఆవరణలో ముద్దపొలు నిర్వహించి ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గంగమ్మ తల్లి ఉత్సవాల సందర్భంగా దేవస్థానం ఆవరణ పరిసరాలు భక్తులతో సందడి నెలకొన్నది.

## 'రేషన్ డీలర్ల పనితీరు ఆధారంగానే ప్రభుత్వ ప్రతిష్ఠ పెంపు'



అద్దంకి, మేజర్‌న్యూస్: రేషన్ డీలర్ల పనితీరు ఆధారంగానే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుందని తహసీల్దార్ జి.శ్రీచరణ్ అన్నారు. ఎన్ఫోర్స్మెంటు ఉపతహసీల్దార్ సుధీర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తహసీల్దార్ మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీ నుంచి రేషన్ సరుకులు దుకాణాల వద్దనే పంపిణీ చేయనున్న నేపథ్యంలో మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో వాలంటీర్ల మాత్రమే పింఛన్లు పంపిణీ చేసేవారని, కూటమి ప్రభుత్వంలో సచివాలయ సిబ్బంది సమర్థంగా పంపిణీ చేస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో రేషన్ దకాణాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారు, దివ్యాంగులకు తొలి ఐదు రోజుల్లోనే ఇంటి వద్దనే సరుకులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి రోజూ ఉదయం 8-12, సాయంత్రం 4-8 గంటల వరకు దుకాణాలు పని చేయాలన్నారు. దుకాణాల వద్ద మంచినీటి సదుపాయం ఉండాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో మొత్తం ఐదు మండలాల్లో కలిపి 91,197 మంది తెల్లకార్డుదారులు ఉన్నారన్నారు. మొత్తం 219 రేషన్ దుకాణాల ద్వారా సరుకులు అందిస్తున్నట్లు వివరించారు. పట్టణంలో 18 రేషన్ దుకాణాలు 10,251 కార్డుదారులు, గ్రామీణంలో 40 రేషన్ దుకాణాలు 15,523 తెల్లకార్డుదారులు ఉన్నారు. కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఉపాధి పథకంలో పండ్ల తోటల పెంపకం: ఏపీఓ నాయక్

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: జాతీయ ఉపాధిహామీ పథకం కింద 2025-26 సంవత్సరానికి సంభందించి పండ్లతోటల పెంపకంపై ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ శ్రీనివాసనాయక్ తెలిపారు. రైతులు బత్తాయి, నిమ్మ, దానిమ్మ, మామిడి, జామ, డ్రాగన్ ఫ్రూట్ తదితర ఉద్యాన పంటలు వేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించి నట్లు రైతులు అవకాశాలను ఉపయోగించు కోవాలని ఏపీఓ అన్నారు. అదేవిధంగా దరఖాస్తు చేసుకునే రైతులు జాబ్ కార్డు కలిగి ఉండాలని, ఐదు ఎకరాలలోపు భూమి ఉండి నీటివసతి ఉండాలని అదేవిధంగా చిన్న, సన్నకారు రైతు ధ్రువీకరణ పత్రాలు, భూమి పాస్ బుక్,అడంగల్ తీసుకుని గ్రామానికి చెందిన ఉపాధి క్షేత్రసహాయకుడు లేదా ఏపీఓను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ తెలిపారు.



## చిట్టా బంగారురెడ్డికి ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ఘన ఇంటూరి నివాళి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు చిట్టా బంగారు రెడ్డి అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు బంగారు రెడ్డి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామకృష్ణ శాస్త్రికి ఘన సన్మానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జ్యోతిష్యంలో గౌరవ డాక్టరేట్ పొందిన జరుగుమల్లి మండలం నర్సింగోలులోని ప్రత్యేక శనీశ్వరాలయం ప్రధాన అర్చకులు పైడిపాటి వెంకట రామకృష్ణశాస్త్రిని హనుమజ్జయంతి ఉత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. పరాశర అకాడమి ఆఫ్ ఆస్ట్రాలజీకల్ సైన్స్ వారు ఈనెల 19వ తేదీన హైదరాబాద్‌లోని త్యాగరాజ గానసభలో పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణిశర్మ గౌరవ డాక్టరేట్‌ను రామకృష్ణ శాస్త్రికి అందజేశారు. డాక్టర్ జంధ్యాల చంద్రభాస్కర శాస్త్రి వద్ద జ్యోతిష్యాన్ని నేర్చుకొని గత రెండు దశాబ్దాలుగా జ్యోతిష్యంపై విశేష పరిశోధనలు చేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గౌరవ డాక్టరేట్‌ను అందజేసినట్లు రామ కృష్ణశాస్త్రి తెలిపారు. గ్రామంలోని ప్రసన్నాంజనే యస్వామి 35వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభపై గ్రామస్థులు రామకృష్ణశాస్త్రిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు అధ్యక్షత వహి ంచారు. కార్యక్రమంలో సినిమా డైరక్టర్ జంధ్యాల మల్లికా ర్జున శాస్త్రి, గ్రామ పెద్దలు పాతూరి కోటేశ్వరరావు, పావు లూరి సుబ్బారావు, పావులూరి నాగేశ్వర రావు, చెన్నారెడ్డి మాలకొ ండయ్య, పావులూరి వెంకట శేషారావు, కుటుంబ సభ్యులు, అభిమానులు, తదితరులు ఘనంగా సత్కరించారు. ప్రభపై ఏర్పాటు చేసిన చవట పాలెం గంగా భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో కళాకారులు చేసిన కోలాటం అలరించింది.

# పొగాకు రైతులకు అండగా జగనన్న పోరుబాట: మాజీ ఎమ్మెల్యేలు



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు అండగా ఈనెల 28న పొదిలి పొగాకు బోర్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టనున్న జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, వైకాపా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాస్ రెడ్డిలు కోరారు. శనివారం పొదిలి పట్టణంలోని వివేకానంద కాలేజీలో కొనకనమిట్ల మండల వైకాపా నాయకుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రైతు సంక్షేమమే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొ న్నారు. పొగాకు రైతులకు అండగా నిలబడినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టనున్న జగనన్న పోరుబాట కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతు సంఘం నాయ కులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండల కన్వీనర్ మోరాశంకర్‌రెడ్డి, ఎంపీపీ మోర బోయిన మురళీకృష్ణ యాదవ్, జడ్పీటిసి అక్కి దాసరి ఏడుకొండలు, జిల్లా అధికార ప్రతినిధి మెట్టు వెంకటరెడ్డి, చినారికట్ల మాజీ ఉపసర్పంచ్ ఉదు ముల గురువారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు కామసాని వెంకటేశ్వర రెడ్డి,వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# సచివాలయాలను ఎంపీడీవో సందర్శన



కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి, రెడ్డిచర్ల సచివాలయాలను స్థానిక ఎంపీడీవో సయ్యద్ మస్తాన్‌వలి శనివారం ఆకస్మి కంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాల యాలలోని రికార్డులను పరిశీలించి సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయాల ద్వారా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఒక్కొక్కటిగా సమీక్షించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇస్తూ ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలని ఎప్పటికప్పుడు కార్యక్రమాల గురించి ప్రజల్లో అవగాహన పరచాలని సిబ్బందిని సూచించడం జరిగింది. అలాగే ప్రస్తుతం జరుగుతున్న యోగా ఆంధ్ర సర్వేకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని సర్వేను సరిత గతిన పూర్తి చేస్తూ పై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ అందు బాటులో ఉండాలని తెలియజేశారు. సిబ్బంది సెలవులు పెట్టుకోవాలనుకున్నప్పుడు పై అధికా రులకు తెలియజేస్తూ స్థానిక డిడిఓకు అందు బాటులో ఉండాలని, పర్యటనకు వెళ్లేటప్పుడు మూమెంట్ రిజిస్టర్‌లో తప్పక తెలియపరచాలని, సమయాన్ని పాటించి బాధ్యతగా విధులు నిర్వహిం చాలని తెలియజేశారు. వేసవికాలం అయ్యేవరకు తాగునీటి ఎద్దడి అనే సమస్య తలెత్తకుండా, శానిటేషన్ పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియ జేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ గవినివారిపాలెం, పిట్టువారిపాలెం పంచాయతీలలోని నీటమునిగిన వేరుశనగ పొలాలను చీరాల వైయస్సార్ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి పరిశీలించారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పంటల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ పంటపొలాలు బాగా నీరు నిలిచి పాడైపోయే పరిస్థితిని ఏర్పడిందని అంతేకాకుండా కొద్ది రోజులుగా వేసిన పొలాలు మొలక కూడా బయటకి రాలేదు కనుక ఒక్కో ఎకరానికి 35 వేల నుంచి 40 వేల వరకు ఖర్చు అయిందని చెప్పారు. కనుక వ్యవసాయ అధికారులు వెంటనే నష్టపోయిన రైతులను వివరాలను తీసుకుని ప్రభుత్వానికి తెలియజేసే ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారాన్ని రైతులకు అందజేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కే.బిట్రగుంటలో ఐదుగురిపై అట్రాసిటీ కేసు నమోదు




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.బిట్రగుంట గ్రామంలో గత నెల 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో నిర్వహించిన అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగింపులో ఆధిపత్య కులాలు అడ్డగించి దుర్భాషలా డినందుకు అందులో ఐదుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు జేబీఎం పీపుల్ జేఏసీ అంబటి కొండలరావు తెలిపారు. శనివారం ఐదుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసికేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ తీసుకోవడం జరిగిందని ఆయన విలేకరులకు తెలిపారు.

## ఫారమ్ పాండ్స్, క్యాటిల్ షెడ్లను సందర్శించిన అధికారులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలోని మంచికలపాడు మరియు మువ్వావారిపాలెం గ్రామ పంచాయతీలలో ఫారమ్ పాండ్స్ మరియు క్యాటిల్ షెడ్ పనులను శనివారం తాడేపల్లి, పి ఆర్ అండ్ ఆర్ డి. కమిషనర్ కార్యా లయం, చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ బి. గోపీనాథ్ సందర్శించి పరిశీలి ంచారు. చీమకుర్తి మండలం లో 314 ఫారమ్ పాండ్స్ మంజూరయ్యాయని, 61 ఫారమ్ పాండ్స్ నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని, 36 ఫారమ్ పాండ్స్ పూర్తి అయ్యాయని, మండలానికి 14 క్యాటిల్ షెడ్స్ మంజూరు కాగా, 14 క్యాటిల్ షెడ్స్ పూర్తయినట్లు ఎంపీడీవో కే రాఘవేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ తో పాటు డూమా ప్రాజెక్టు డైరెక్టర్ జి.జోసెఫ్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్, డిడబ్ల్యుఎంఎ, ప్రకాశం, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్, ప్రకాశం,ఏపిడి, ఎంపిడిఓ, ఏపిఓ సంబంధిత ఫీల్డ్ సిబ్బంది కూడా హాజరయ్యారు.

## యోగ చేద్దాం ఆరోగ్యం కాపాడుకొందాం



మార్టూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా ఆయుష్ శాఖ వారిచే ద్రోణాదుల గ్రామంలో యోగాను చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ర్యాలీ నిర్వహించి యోగా మాస్టర్ చంద్రచే యోగా క్లాసులు గురించి తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.కృష్ణ కుమార్, డాక్టర్ జి.అంజమ్మ, అసిస్టెంట్స్ శేష సాయి, తనూజ, యోగ మాస్టర్ చంద్ర గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం 30 మందికి యోగా క్లాస్ నిర్వహించారు.

## భగత్‌సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు చీమకుర్తిలో రక్తదాన శిబిరం

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వారోత్సవాలలో భాగంగా మే 25న ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జవహర్ నర్సింగ్ హోమ్ నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎస్ఎఫ్ఐ మరియు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా గత రెండు సంవత్సరాలలో 400మందికి పైగా రక్తదానం చేయడం జరిగింది. చీమకుర్తి మరియు పరిసర ప్రాంత ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఎప్పుడైనా రక్తదానం చేయడంలో భగత్ సింగ్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ముందుంటుంది అని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి దేవరాజు తెలిపారు. అదేవిధంగా నేడు జరిగే బ్లడ్ డొనేషన్ క్యాంపులో చీమకుర్తికి చెందిన విద్యార్థులు యువకులు పాల్గొని ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపును జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ఉద్యోగాలకు గడువు తేదీ పెంచండి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రరాష్ట్రంలోని హైకోర్టు పరిధిలో వివిధ ఉద్యోగాలకు ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేశారు. మొత్తం 1650 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వగా ఇందులో సుమారు 1000 ఉద్యోగాలకు ఇంటర్, పదవ తరగతి మరియు 7 వ తరగతి విద్యార్హత కల్గి ఉంది. సుమారు 500 ఉద్యోగాలకు 7వ తరగతి విద్యార్హత నిర్ణయించారు. ఆయా పోస్టులకు అప్లై చేసేందుకు జూన్ 2 ఆఖరి తేదిగా ప్రకటించారు. ఈ పోస్టులను ఆన్‌లైన్ చేయాల్సి ఉంది.ఈ ప్రక్రియలో భాగంగా హైస్కూల్ స్థాయిలో మార్కుల లిస్ట్, ట్రాన్సఫర్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్స్ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం స్కూల్స్ కి వేసవి సెలవులు ఉన్న నేపథ్యంలో ఆ సర్టిఫికెట్స్ తీసుకునే పరిస్థితి లేదు. స్కూల్స్ తెరిచే లోగా పలు ఉద్యోగాలకు అప్లై చేసేందుకు ఆఖరి తేది ఐపోతుంది. ఈ పరిస్థితి ని తమరు దయతో అర్ధం చేసుకొని రాష్ట్రం లో వేలాది నిరుద్యోగులకు న్యాయం చేయాలని ప్రకాశం జిల్లా చీమకుర్తి మండల భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. ఈ విషయమై సంబంధిత అధికారులతో మాట్లాడి పోస్టుల గడువు పెంచేలా చర్యలు తీసుకుని వేలాది నిరుద్యోగులకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ రాష్ట్రబిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి మెయిల్ చేసినట్టు తెలిపారు.

## నేడు పద్మశాలి ప్రతిభా పురస్కారాలు-2025

చీమకుర్తి, మేజర్‌న్యూస్:చీమకుర్తి పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో తృతీయ ప్రతిభ వార్షికోత్సవాలను పురస్కరించుకొని "పద్మశాలి ప్రతిభా పుర స్కారాలు-2025" విద్యార్థులకు అందజేయనున్నారు. 25వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు చీమకుర్తి పట్టణంలోని శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారి కళ్యాణ మండపంలో పద్మశాలి విద్యార్థులను ప్రోత్సహిం చాలనే లక్ష్యంతో 10వ తరగతిలో 500 మార్కులు, ఇంటర్లో 900 మార్కులు పైన సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు చీమకుర్తి పద్మశాలి సేవా సంఘం నిర్వాహకులు తెలిపారు.

## వివాహ వేడుకల్లో టిడిపి నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎలుకవారిపల్లి గ్రామానికి చెందిన ఇరకసాని చిన్న నరసయ్య మనుమరాలు లక్ష్మీదేవి బోడా మల్లికార్జున వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, దేవిరెడ్డి తిరుపతిరెడ్డి, పగడాల శ్రీనివాసులు రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ భూమి పూజలో ఎస్‌టిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి ఆర్టీసీ డిపో ఆవరణం నందు టిడిపి నాయకులు సద్గురు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో హనుమంతుని పాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, గాయం రామిరెడ్డి, సుమిత్ర తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## 38 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కొండయ్య



చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల టీడీపీ క్యాంపు కార్యాలయంలో 38 మంది లబ్ధిదారులకు రూ.25,10,965లు విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను చీరాల ఎమ్మెల్యే మద్దలూరు మాలకొండయ్య చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆరోగ్య సేవల నిమిత్తం కూటమి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తుంది అని చెప్పారు. ఈ నెలలో 54 లక్షలను సీఎం సహాయ నిధి నుండి చీరాల నియోజకవర్గ ప్రజలకు అందించామని చెప్పారు. రానున్న రోజులలో చీరాల నియోజకవర్గ ప్రజలకు అన్నీ రకాలగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మాజీ శాసనసభ్యులు బాచిన చెంచు గరటయ్య, ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్దన్, పిక్కి నారాయణ, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన లలిత్‌సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని డా.గొట్టిపాటి లక్ష్మీ నివాసం వద్ద ముండ్లమూరు మండలానికి చెందిన పాలేపోగు దావీద్‌కు రూ.65,572ల సియం సహాయనిధి చెక్‌ని టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారుని కుటుంబ సభ్యులు, ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాకేష్, సాగర్‌ను సన్మానించిన తెలుగుయువత




దర్శి మేజర్‌న్యూస్. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డింది రాకేష్,టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్‌ను తెలుగుయువత నాయకులు ఘనంగా సన్మానించారు. మహానాడు కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ రాకేష్ దర్శి కి వచ్చారు. సమావేశం అనంతరం రాకేష్, డాక్టర్ లలిత్ సాగర్, మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు ని తెలుగు యువత నాయకులు గుర్రం బాల కృష్ణ, పుట్ట నరసింహారావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు న్యాయం చేయాలి

అయోమయ స్థితిలో బర్లీ సాగు చేసిన రైతులు: గొట్టిపాటి లక్ష్మి

రైతులు కోసం పోరాడే ప్రభుత్వం టిడిపినే

పొగకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది: మంత్రి అచ్చెన్నాయుడు



దర్శి, మేజర్‌న్యూస్: పొగాకు పండించిన రైతులను కొనుగోలు చేసి ఆదుకోవాలని దర్శి నియోజక వర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మంత్రిని కోరారు.మార్టూరు మండలం, ఇసుక దర్శిలో గల ఏలూరు క్యాంపు ఆఫీస్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రివర్యులు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావుతో పాటు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, జిల్లా కలెక్టర్, సంబంధిత ముఖ్య అధికారులతో కలిసి, పొగాకు రైతులు, పొగాకు కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది వ్యవసాయ మంత్రి అచ్చంనాయుడు హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులతో పొగాకు రైతుల కష్టాలపై శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో తక్షణమే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించి పండించిన పొగాకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అచ్చం నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రకాశం జిల్లాలో తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నియోజకవర్గాలు ఇన్చార్జులు, రైతు ప్రతినిధులతో పొగాకు రైతుల కష్టాల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అచ్చం నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల కోసం పోరాడే ప్రభుత్వమని వెల్లడించారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి పొగాకు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గంలో పొగాకు రైతులు నష్టాలను పోతున్నారు పండించిన పొగాకు పంట కొనేనాదులు లేదు దాదాపు దర్శి నియోజకవర్గంలో 30 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారు బ్యారన్‌నీల పొగాకు వెయిట్ బర్లి పొగాకు సిరి పొగాకు రకాలు సాగు చేశారు. బారినీపొగాకు 25000 కొంటె గాని గిట్టుబాటు అయ్యే పరిస్థితి లేదు. ఒబేకో బోర్డు కొనుగోలులో కొంత నిరాశక్తితో ఉండడంతో రైతులు ఇబ్బందులు గురవుతున్నారు పొగాకు చెక్కులు వేలం కేంద్రాలకు వెళ్లి వెనక్కు పంపుతున్నారు. రైతులు వెళ్లిన వెనక్కి రావడంతో బాడుగ నష్టపోతూ మానసికంగా కృంగిపోతున్నారు పొదిలి వెల్లంపల్లి కనిగిరి కేంద్రాలలో పొగాకు సరిగా కొనక వెనక్కు వస్తున్నాయి కొంటున్న పొగాకు కూడా 20000 మద్దతు రేటు ప్రకటించడం వల్ల రైతులు నష్టపోతున్నారు ఇక వైట్ బర్లీ పొగాకు ప్రైవేట్ కంపెనీలు ఐటిసి జిపిఎ కంపెనీలు కొనుగోలుకు నిరాశక్తి చూపుతున్నాయి. పది నుండి 15వేల లోపు ఉండటం వల్ల రైతులు లబోదిబోమంటున్నారు. అదేవిధంగా సిరి పొగ కు 20 వేల వరకు కొనాల్సి ఉండగా వేలం కేంద్రాలలో కొనుగోలు చేయడం లేదు ఇలా దొనకొండ, దర్శి, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో 30 వేల ఎకరాలలో పొగాకు రైతులు ఇబ్బందులు గురవుతున్నారు వెంటనే సంబంధిత టొబాకో అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని కోరారు. దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు స్పందిస్తూ ప్రతి పొగాకు రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇవ్వడం జరిగిందని డాక్టర్ లక్ష్మీ సందర్భంగా తెలిపారు.

# రైతు శ్రేయస్సే టిడిపి ధ్యేయం

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి





పొదిలి, మేజర్‌న్యూస్: రైతు శ్రేయస్సే తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ ధ్యేయమని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శనివారం స్థానిక టొబాకో బోర్డును సందర్శించి పొగాకు వేలం ప్రక్రియను పరిశీలించారు. అనంతరం సూపరిండెంట్ గిరిరాజ్ కుమార్ కార్యా లయంలో వివిధ పొగాకు కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ఆయా కంపెనీల యాజమాన్యంతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పొగాకు బోర్డును సందర్శించి కంపెనీల ప్రతినిధులతో మాట్లాడటం జరిగింద న్నారు. సోమవారం నుండిలో గ్రేడ్ బెల్లను అందరూ ప్రతినిధులు అధిక సంఖ్యలో కొనుగోలు చేయను న్నారన్నారు. రైతులెవరు ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు ఏ కష్టం వచ్చిన వెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, టిడిపి జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమాంస, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రసూల్ మొహమ్మద్, మాజీ శివాలయం చైర్మన్ సామంత పూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌బాషా, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, తెలుగుదేశం నాయకులు మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పుట్ట కొండలు, ముల్లాబుచ్చి బాబు, రైతునాయకులు ఆవులూరి కోటేశ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

## చిన్నారులను రక్షించిన వ్యక్తికి డిఎస్పీ రివార్డు

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తాటిచెర్ల మోటు వద్ద శుక్రవారం జరిగిన లారీ కారు ఢీకొన్న సంఘటనలో కారులో ఇరుక్కు పోయిన చిన్నారులను రక్షించిన వ్యక్తికి శనివారం నాడు స్థానిక డి.ఎస్.పి నాగరాజు, స్థానిక సీఐ రామకోటయ్య, ఎస్సై నాగరాజు, సిబ్బందితో కలిసి రివార్డును అందించారు. ప్రమాదం జరిగిన సమయంలో తాటిచెర్ల గ్రామానికి చెందిన పాశం బాల వెంకటరెడ్డి సమీపంలోనే ఉండి, వెంటనే స్పందించి కారు వెనుక భాగం వైపు ఉన్న అద్దాన్ని పగలగొట్టి చిన్నారులను రక్షించి, చికిత్స కోసం వైద్యశాలకు తరలించిన విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై నాగరాజు డీఎస్పీ దృష్టికి తీసుకు వెళ్ల డంతో వెంటనే స్పందించిన డి.ఎస్.పి నాగరాజు కష్టకాలంలో చిన్నారులను ఆపదనుండి రక్షించిన అభినందిస్తూ రివార్డును అందజేశారు. చిన్నారులను కాపాడడం పట్ల ఆయన చేసిన మేలు వెలకట్ట లేనిదని, ఈ విధంగానే స్పందించినట్లయితే వాళ్ల ప్రాణాలను కాపాడి వారికి జీవితాన్ని ఇచ్చిన వారవుతారని తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యుత్తు సరఫరాకు భూగర్భ లైన్లు ఏర్పాటు చేయాలి







బాపట్ల మేజర్ న్యూస్: కలెక్టరేట్ కార్యాలయం వెనుక ఉన్న జిల్లా కార్యాలయాలకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యంత సురక్షిత విద్యుత్ సరఫరాకు భూగర్భ లైన్లు ఏర్పాటు చేయాలి అని పలువురు ఉద్యోగులు వారి అభిప్రాయాన్ని తెలియ జేశారు.బాపట్ల జిల్లా 4 ఏప్రిల్ 2022 న ఆంధ్రప్ర దేశ్ ప్రభుత్వం చేసిన జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఏర్పడింది. ఈ పునర్వ్యవస్థీకరణలో రాష్ట్రంలో 13 కొత్త జిల్లాలను సృష్టించారు, దీనితో మొత్తం 26 జిల్లాలు ఏర్పడ్డాయి. బాపట్ల జిల్లా గుంటూరు జిల్లాలోని 12 మండలాలు (తెనాలి డివిజన్ నుంచి) ప్రకాశం జిల్లాలోని 13 మండలాలను కలిపి ఏర్పాటు చేశారు. దీనికి బాపట్ల పట్టణం పరిపాలనా కేంద్రంగా ఎంచుకొని పంచాయతీరాజ్ శాఖ ఎక్స్టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ ఆవరణలో కలెక్టరేట్ కార్యాలయం పోలీసు ప్రధాన కార్యాలయం స్థాపించి పరిపాలన సాగిస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వం లో ఏపీ హెచ్ ఆర్ డి ఏ మానవ వనరుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసి ఉద్యోగులకు కేంద్రంగా ఏర్పాటు చేశారు. జిల్లా



పునర్వ్యవస్థీకరణలో ఏ పి హెచ్ ఆర్ డి ఇ సంస్థను మంగళగిరి పట్టణానికి తరలించి ప్రభుత్వ జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేశారు. శిక్షణ తరగతులకు వచ్చు ఉద్యోగులు వసతి గృహాలకు కొన్ని పురాతన భవనాలను ఆధునీకరణ చేసి ఉపయోగించారు వాటిని ఇప్పుడు జిల్లా కార్యాలయాలుగా స్థాపించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుండి వచ్చు అర్జీ దారుల మౌలిక వసతుల కల్పనకు మరుగుదొడ్ల నిర్మాణానికి కలెక్టర్ ఆదేశించి ఉన్నారు. కలెక్టరేట్ ఆవరణలో మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతున్న క్రమంలో నిర్మాణానికి ముడి పదార్థ కంకరు మొక్క రవాణా చేస్తున్న టిప్పర్ బుధవారం సాయంత్రం అన్లోడ్ చేయుటకు రివర్స్ చేస్తున్న క్రమంలో కరెంటు స్తంభానికి ఢీకొని తీగలు తెగిపోయి జిల్లా కార్యాలయాలు జిల్లా విపత్తు అగ్నిమాపక సేవల శాఖ, మత్స్యశాఖ, గృహ నిర్మాణ సంస్థ, గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ శాఖ జిల్లా గ్రామపంచాయతీ అధికారి కార్యాలయం, పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రెండు రోజులు పాటు సూర్యుడి వెలుగులో సెల్ఫోన్ దీపాలతో విధులు నిర్వహించారు. శుక్రవారం జిల్లా అధికారుల ఒత్తిడితో విద్యుత్ కార్మికులు తాత్కాలిక విద్యుత్ సరఫరా అందించారు. విద్యుత్ సరఫరా అంతరాయానికి పలువురు ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి జిల్లా కార్యాలయాలకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అత్యంత సురక్షిత విద్యుత్ సరఫరాకు భూగర్భ లైన్లు ఏర్పాటు చేయాలని వారి అభిప్రాయాన్ని తెలియజేశారు.

# జన సైనికులకు సభ్యత్వ కిట్లను అందించిన కామిశెట్టి



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: జన సైనికులకు, వీర మహిళలకు భరోసాని కల్పించడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని జనసేన పార్టీ యువ నాయకులు కామిశెట్టి సాయిబాబు బాపట్ల పట్టణంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయి బాబు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ప్రమాద, జీవిత బీమా పొందవచ్చు అన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. భారతదేశంలోనే ఎటువంటి రాజకీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఇప్పటి వరకు తలపెట్టలేదన్నారు. కార్యకర్తకు , కార్యకర్త కుటుంబానికి అండగా ఉండటం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని, అటువంటి కార్యకర్తకు ప్రమాదవశాత్తు జరగరానిది జరిగితే పవన్ కళ్యాణ్ రూపొందించిన ఈ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ఇన్సూరెన్స్ పొందుపరచడం జరిగిందన్నారు. మొదటి సంవత్సరం సభ్యత్వం కేవలం వందల్లో మాత్రమే ఉందని, రెండో సంవత్సరం అది వేలల్లోకి చేరిందని, మూడో సంవత్సరం లక్షల్లోకి వచ్చిందని, ఈ ఏడాది పది లక్షల పైచిలుకు క్రియాశీలక సభ్యత్వ నమోదు సంకల్పంతో ముందుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం సభ్యత్వాలు తీసుకున్న వారికి జనసేన సభ్యత్వం కార్డు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు ప్రశాంతంగా ఉండాలి: ఎస్సై శివకుమార్

పిట్టల వాని పాలెం మేజర్ న్యూస్: ప్రతి శుక్రవారం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా సంగుపాలెం గ్రామంలో చందోలు స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెంకట శివ కుమార్ పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వెంకట శివ కుమార్ మాట్లాడుతూ మండలంలో గొడవలు లేని గ్రామాలు రెండు గుర్తించాము వాటిలో ఒకటి సంగుపాలెం గ్రామం అని సంగుపాలెం గ్రామంలో శాంతియుత వాతావరణం ఉన్నది అని కొనియాడారు, సమస్య ఏదైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అంతేకానీ రెండు వైపుల నుంచి సమస్యలు సృష్టించుకోవద్దని అలా అయితే రెండు వైపులా కేసులు నమోదు చేయవలసి వస్తుందని, త్వరలో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అవకాశం ఉన్నంతవరకు ఎవరికి వారు వారి ఇంటికి కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంలో హాజరైన యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు మంచి మార్గంలో నడవాలని, బాగా చదువుకొని ఉన్నత స్థితిలో ఉండాలని, చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు మొత్తం కలిగి ఉండాలని, ఎవరు చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని గ్రామంలో ఏ సమస్య వచ్చినా నేను కానీ మా సిబ్బంది కానీ ఎప్పుడూ అందుబాటులో ఉంటామని,రాత్రులు యువకులు రోడ్లమీద సంచరించవద్దని రాత్రులు పెట్రోలింగ్ నిర్వహిస్తామని, ఇంకా గ్రామ సమస్యలు ఏమైనా ఉంటే తనకు తెలియజేయాలని వాటిని చట్ట పరిధిలో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అందరూ కలిసిమెలిసి సహృదయంతో



జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గ్లోరి యానెట్ సౌపాటి, సర్పంచ్ శివ కుమారి, బర్మా జాన్ బాబు, బర్మా బుల్లెయ్య, బర్మా సుబ్బయ్య, చందోలు రవి కుమార్, వడ్లమూడి గాంధీ, మాట్లాపూడి నిఖిల్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, పోలీస్ స్టేషన్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# వేర్వేరు చోట్ల చోరీలు

ముండ్లమూరు మేజర్ న్యూస్ 3000 ప్రదేశాల్లో దొంగతనాలు జరిగాయి పసుపుగల్లు గ్రామానికి చెందిన పెద్ది శెట్టి అంకమ్మ ఇంట్లో బంగారం వస్తువు లు చోరీ కి గురయ్యాయి చైన్, బ్రాస్లెట్ ఉంగరం, చెవిదిద్దు కమ్మలు చోరీకి గురయ్యాయని బాధితురాలు తెలిపారు. ఇంట్లో నగదు తో పాటు మరికొన్ని వస్తువులు ఉన్న వాటిని తీసుకెళ్లలేదు. సంఘటన స్థలాన్ని ఎస్. ఐ కమలకర్ పరిశీ లించి దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా ముండ్లమూరులోని తాళ్లూరు రోడ్ లో గల దద్దాల గురవయ్య కు చెందిన ఏడు పిల్లర్ బాక్సులు,సెంటర్లో శివారెడ్డికి చెందిన ఆరు పిల్లర్ బాక్సులు చోరీకి గురయ్యాయి దీనిపై పోలీసులు విచారణ చేపట్టారు.

## వేగవంతంగా జరుగుతున్న చప్టా పనులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెల్లటూరు ఛానల్–భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ పై శిథిలమైన చప్ట పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.గత సంవత్సరం నవంబర్ మాసంలో కూలిపోయిన ఈ చప్టాను తొలగించి నూతనంగా నిర్మించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ 11 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన చప్టా కు గత నెల 23వ తేదీన వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు భూమి పూజ చేసే శంకుస్థాపన చేశారు. ఆనాటి నుండి నేటి వరకు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.ఈ పనులను రానున్న ఖరీఫ్ సీజర్ కు పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేసి రైతులకు సకాలంలో నీ రందించేందుకు ప్రభుత్వం మరియు ప్రభుత్వం యంత్రాంగం రేయింబవళ్లు పనిచేస్తున్నట్లు తెలియ వచ్చింది. ఈ చప్టా పనులు పూర్తి చేసి 36 వేల యకరాల ఆయకట్టు భూములకు నీరు సకాలంలో అందించి,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు అధికార యంత్రాంగం పట్టుదలతో ఉంది. రెండు మూడు రోజుల్లో ఖానాలు పూర్తి చేసి చప్తా పై వంతెన స్లాబు వేసేందుకు కాంట్రాక్టర్ పనులను వేగవంతం చేశారు.ఈ నేపథ్యంలో రైతులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## రేషన్ డీలర్లతో, వీఆర్వోలతో తహశీల్దార్ సమీక్ష



కొల్లూరు, మేజర్‌న్యూస్: జూన్ 1 వ తేదీ నుండి రేషన్ షాపు నుండి నిత్యవసర సరుకులు పంపిణీ జరుగుతున్న సందర్భంగా శనివారం కొల్లూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లు, గ్రామ రెవిన్యూ అధికారులతోనూ విధివిధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ బి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు అందరూ చౌక దుకాణాలను తనిఖీ చేసి ఈ పి ఓ ఎస్ మిషన్లను ఎం డి యు ఆపరేటర్లు వద్ద నుండి రేషన్ డీలర్లకు అందే విధంగా చూడాలని ఆయన కోరారు. ఈ పంపిణీ జూన్ ఒకటవ తేదీ నుండి రేషన్ షాపుల నుండి నిత్యవసర సరుకులు పంపిణీ జరుగుతుందని రేషన్ షాపులో 1 వ తేదీ నుండి 15వ తేదీ వరకు పంపిణీ ఉంటుందని ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పంపిణీ జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వోలు, మండల పరిధిలోని డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహాలను అప్పగించిన పోలీసులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: కొమరోలు మండలం తాటిచెర్లమోటు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఆరుగురు మృతి చెందారు. లారీ, కారు ఢీకొని కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు మృతి చెందగా మరో ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. మృతులలో ఇద్దరు మహిళలు కూడా ఉన్నారు. తీవ్రంగా గాయపడ్డ చిన్నారులను మొదట గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తర్వాత మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి శనివారం తెల్లవారుజాము నుంచి పంచనామా పూర్తి చేశారు. అనంతరం మృతదేహాలను పోలీసులు మృతుల బంధువులకు అప్పగించారు. వాటిని ఓ ప్రైవేటు మార్చురీ వ్యానులో అంత్యక్రియలు పూర్తి చేసేందుకు మృతుల స్వగ్రామమైన బాపట్ల మండలం స్టువర్ట్ పురం గ్రామానికి తరలిస్తున్నట్లు మృతుల బంధువులు తెలిపారు. ప్రమాదంలో మొగలి భవాని(22), గజ్జల అంకాలు(45), గజ్జల నరసింహ(23), గజ్జల జోసెఫ్ (25), బచ్చుల సన్నీ(24), కారు డ్రైవర్ కర్రెద్దుల దివాకర్ (24) మృతి చెందారు. బాలుడు జితన్, బాలిక శిరీషకు గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు.

సూర్య
www.suryaa.com



## సమాజంలో మూగజీవాలను సంరక్షించాలి

### - మండవ మురళీకృష్ణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు రంగారావు చెరువు కట్ట గాంధీ విగ్రహం వద్ద మూగ జీవాల సంరక్షణ అవగాహన సదస్సు సంస్థ వ్యవస్థాపకులు టి . దివ్య అధ్యక్షతన జరిగినది. మురళీకృష్ణ మాట్లాడుతూ వీధి కుక్కలు ఇతర మూగజీవాలను సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ ఒంగోలు నగరంలో సంరక్షిస్తుందని ఆ సంస్థకి ఆర్థికంగా అండగా నిలవాలని తెలిపారు. డాక్టర్ శాంతి మాట్లాడుతూ మూగజీవాలకు ఆహారము నీరు అందించాలని యాక్సిడెంట్ జరిగిన సందర్భంలో వ్యాధులు పాలైనప్పుడు వాటి ఆలనా పాలన చూడాలని జంతువులకు ప్రత్యేకంగా దాన సంస్కారాలకి స్మశానం స్థలం ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్పొరేటర్ మలగా రమేష్ మాట్లాడుతూ జంతు సంరక్షణకు సేవ్ ది యానిమల్ ఫౌండేషన్ చేస్తున్న సేవలకు అభినందనలు తెలిపారు తన వంతు ఆర్థిక సహకారం అందిస్తానని తెలిపారు. మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ వీధి కుక్కలకు ఆహారం వైద్య ఖర్చులకు జంతు ప్రేమికులు సేవ్ ది యానిమల్ ఫౌండేషన్కు ఆర్థికంగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోసూరి శ్రీదేవి, ఒంగోలు మురళీకృష్ణ డాక్టర్ సిహెచ్ సుధాకర్ బాబు. సుధీర్ బాబు శ్యామలరావు తదితరులు అవగాహన సదస్సులో పాల్గొని ప్రసంగించారు.

## అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య



పంగులూరు, మేజర్ న్యూస్: కౌలు వ్యవసాయం చేసి అప్పుల పాలైన ఒక యువ రైతు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం రాత్రి పంగులూరు మండలం జనకవరం గ్రామంలో జరిగింది. జనకవరం గ్రామానికి చెందిన తల్లపనేని శ్రీనాథ్(37) కరోనా కు ముందు వరకు బళ్లారిలో కౌలు వ్యవసాయం చేశాడు. అక్కడ అప్పుల పాలై వ్యవసాయాన్ని ముందుకు సాగించలేక కరోనా సమయంలో స్వగ్రామమైన జనకవరం వచ్చాడు. అనంతరం గత ఐదు సంవత్సరాల నుండి స్థానికంగా జనకవరంలోనే ఉంటూ, కౌలు వ్యవసాయం చేస్తూ ఈ సంవత్సరం కూడా ఏడు ఎకరాలు కౌలు భూమి తీసుకొని అందులో నల్ల బర్లీ, జూటు, శనగ పంటలను సాగు చేశాడు. ఈ మూడు పంటలు సరైన దిగుబడి రాక వచ్చిన కాస్త కూడా ఇంతవరకు అమ్ముడుపోక అప్పుల పాలయ్యాడు. 30 లక్షలు వరకు అప్పుల పాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధ భరించలేక ఇటీవల తనకున్న రెండు ఎకరాల 14 సెంట్లు భూమిని కూడా అమ్మేసినట్టు చెప్పారు. గ్రామంలో సొంత ఇల్లు కూడా లేదు. ఒకవైపు పండించిన పంట అమ్ముడు పోక, అప్పుల బాధను తట్టుకోలేక రాత్రి పొలం వెళ్లిన శ్రీనాథ్ అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మరణించిన శ్రీనాథ్ కు భార్య వందన, తొమ్మిది సంవత్సరాల కుమార్తె, ఆరు సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

## నిత్యం కరెంట్ కోతలు

### - ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలు

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వేసవిలో ప్రజలు గాలి సరిగా వీచ నందున ఇంటి నుండి బయటకు రావాలంటే ఒకవైపు వడ దెబ్బ మరోవైపు రాత్రి పూట దోమల దెబ్బకు గురికాకుండా ఉండేందుకు ప్రభుత్వం నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి లోడ్ రిలీఫ్ పేరుతో రాత్రిపూట విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో వృద్ధులు పసిపిల్లలు నానా అవస్థలు పడుతున్న ఈ విషయంలో ఉన్న అధికారులు ఎలాంటి చొరవ తీసుకోనందున మండల ప్రజలు ఊపిరాడక గగ్గోలు పెడుతున్నారు. త్రిపురాంతకం మండలంలో 8 విజిట్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి వాటి పరిధిలోని 24 గ్రామపంచాయతీలు 10 శివారు గ్రామాలు ఉన్నాయి. మండలం మొత్తం మీద 65 వేల మంది అధిక శాతం విద్యుత్తు సరఫరాతో అవసరమైనటువంటి ఫ్యాన్లు కూలర్లు ఏసి లాంటి శరీరానికి ఉపశమనం కలిగించే విధంగా విద్యుత్తును ప్రధానంగా ఉపయోగించుకుంటారు ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి నిరంతరాయంగా మెరుగైన విద్యుత్తు అందిస్తాం ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలిగించం అని చెప్పడంలో మాత్రం గొప్పగా ఉన్నది విద్యుత్ సరఫరాలో ఆ శాఖ అధికారులు ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు అవలంబించే పద్ధతులు ప్రజలకు ఎంతో అసౌకర్యంగా ఉందని మండల ప్రజలు వాపోతున్నారు. ప్రజాగ్రహానికి గురికాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ప్రభుత్వ నడుచుకోవాలని విద్యుత్ శాఖపై ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి ప్రజలకు నిత్యం విద్యుత్ సరఫరాలో ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా చూడాలని కూడా మండల ప్రజలు ప్రభుత్వానికి విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాద మృతులకు నివాళులర్పించిన వేగేశన





బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామంలో రోడ్డు ప్రమాదం మృతుల అంత్యక్రియల కార్యక్రమానికి హాజరై మృతులకు నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు. అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై గిద్దలూరు నియోజకవర్గ కొమరోలు మండలంలోని తాటిచెర్ల మోటు సమీపంలో హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద శుక్రవారం జరిగిన ప్రమాదంలో స్టువర్టుపురం గ్రామం, న్యూ గ్యాంగ్ కు చెందిన గజ్జల నరసింహ (23), గజ్జల అంకాలు (45), పెద్ద గ్యాంగ్ కు చెందిన గజ్జల జోసఫ్ అలియాస్ బబ్బులు (25), కర్రెద్దుల దివాకర్(24),లారో గ్యాంగ్ కు చెందిన బొచ్చు సన్నీ (27), 1వ గ్యాంగ్ కి చెందిన మొగిలి చిన్న భవాని (23) మృతి చెందారు. భవాని కుమారుడు సిద్ధు, కుమార్తె సిరికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. బాలుడు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం నంద్యాల తరలించారు. బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారని బంధువులు తెలియజేశారు. ప్రమాదంలో మృతి చెందిన వారిని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పంచ నామాలు పూర్తయినంతరం బాపట్ల మండలం స్టువర్ట్ పురం గ్రామానికి మృతదేహాలను తరలించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ వారి భౌతికాయాలకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# యాత్రికుల భద్రతకు ప్రాధాన్యతిస్తూ డ్రోన్లతో నిఘా





సూర్యప్రతినిధి, బాపట్ల: యాత్రికుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సముద్రతీర ప్రాంతాలలో నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశాలతో పోలీస్ అధికారులు శనివారం బాపట్ల జిల్లాలోని సూర్యలంక, రామాపురం బీచ్ లలో, వాడరేవు సముద్రతీర ప్రాంతాలలో డ్రోన్ లను ఎగురవేసి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన సూర్యలంక, వాడరేవు, రామాపురం బీచ్ లలో ఆహ్లాదకరంగా గడిపేందుకు చుట్టుపక్క ప్రాంతాల నుండే కాక ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి యాత్రికులు వస్తుంటారన్నారు. ప్రస్తుతం వేసవి సెలవులు కనుక యాత్రికులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందన్నారు. దానికి అనుగుణంగా సముద్ర తీర ప్రాంతాల్లో పటిష్టమైన



భద్రత చర్యలు తీసుకుంటున్నామన్నారు. యాత్రికుల రక్షణ, భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డ్రోన్ లను సముద్ర తీరాలలో ఎగరవేసి వాటి ద్వారా యాత్రికులు ఎవరైనా ఎక్కువ లోతుకు వెళుతున్నట్లయితే వారిని గుర్తించి హెచ్చరించడం, ఎవరైనా ప్రమాదానికి గురి అయినట్లయితే వెంటనే గజఈతగాళ్ళు, అవుట్ పోస్ట్, మెరైన్ పోలీసులను అప్రమత్తం చేసి వారిని కాపాడడం, యాత్రికులకు, మహిళలకు అసౌకర్యం కలిగించే ఆకతాయిలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు, సముద్రతీర పరిసర ప్రాంతాలలో అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడిచేసేందుకు డ్రోన్ లను వినియోగిస్తున్నామని తెలిపారు. యాత్రికులు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ ఆహ్లాదకరంగా గడిపి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ చేసే సూచనలు యాత్రికుల రక్షణకోసమేనని గ్రహించి పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.

# 28న పొగాకు రైతులకు అండగా జగనన్న పోరుబాట

పొదిలి, మేజర్‌న్యూస్: ఈనెల 28న జరిగే పొగాకు రైతులకు అండగా జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, వైకాపా మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్న వెంకట రాంబాబులు కోరారు. శనివారం స్థానిక వివేకానంద కళాశాలలో వైకాపా మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల కష్టనష్టాలను పట్టించుకోకపోవడంతో అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు రైతులకు అండగా ఉండాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పొగాకు రైతులకు అండగా జగనన్న పోరుబాట కార్యక్రమం పొగాకు బోర్డులో



నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు ,రైతు సంఘం నాయకులు ,రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి కెవి రమణారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గుజ్జుల సంజీవరెడ్డి, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, వైకాపా నాయకులు తలమల్ల సుబ్బారావు, పేరం సుభాష్ చంద్రబోస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.